కథ



# కలుషిత వాతా'వర్ణం'లో...

వీ రాజీ

లంచ్ అవర్ తర్వాత క్లాసు మొదలయింది.

"వసంత్ ఏడీ?"-మధ్యాహ్నం క్లాసు మొదలవుతూనే ముందు వరసలో కూర్చునే కుర్రాడు కనపడకపోవడంతో -అడిగింది పి.ఎస్. (అంటే ఫిజికల్ సైన్సస్) టీచర్ మిస్. కపర్దిని.

"వాడ్ లంచవర్‌లో క్యారియర్ కూడా వదిలేసి, ఎటో వెళ్లిపోయాడు మిస్.. ఆకల్లేదంట-"చెప్పింది ప్రజ్ఞాకుమారి.

వసంత్ ఒక్కడే కాదు, చివరి వరసలో కూర్చునే పవన్‌సాయి కూడా ఆబ్సెంట్. వాడివీ, వీడివీ కలిపి, స్కూలు బ్యాగులూ, క్యారియర్లూ కూడా మొత్తం ఒక కుప్పగా జాహ్నవి దగ్గర వున్నాయి.

అంతలో రొప్పుతూ, యిరవై నిమిషాలు ఆలస్యంగా వచ్చారు. ఆ ఇద్దరూ, చెమటలు కక్కుతున్నారు. దాన్ని బట్టి టీచర్ గ్రహించింది. ఏదో కాని పని చేసి వస్తున్నారన్నమాట వీళ్లిద్దరూ.

ఇంగ్లీషు మీడియం పబ్లిక్ స్కూలు ఎస్.ఇ.పి. అంటే 'సిప్' అంటారు సంక్షిప్తంగా. అక్కడ స్కూలు ఆవరణలో ఇంగ్లీషే మాట్లాడాలి. ఇంగ్లీషే వినాలి. "నో టెల్గూ టాకింగ్ యూ నో?"-అని మాటిమాటికీ వార్నింగ్ ఇస్తాడు సార్‌గారు.

సైన్స్ మిస్ ఇంగ్లీషులో కాస్త వీక్. సైన్స్ పాఠాలు బాగా చెబుతుంది-ఇంగ్లీషులో అడగటానికి-"లంచ్ అవర్‌లో తిండి తినకుండా ఎక్కడికి పోయి చచ్చారు? వేర్ డిడ్ యూ డై?" అంటూ అరిచింది.

కడుపులు పట్టుకొని-"నో హంగ్రీ...! స్టమక్ మోర్ పెయిన్ మిస్!" అంటూ, టాబ్లెట్ వేసుకోడానికి మెడికల్ షాపుకి వెళ్లామని చెప్పారు వాళ్లు.

-"వాట్ టాబ్‌లెట్? పేరు లేదా?'

-"ఉంది మిస్! మందుల షాపువాడు ఇచ్చాడు. పేరు మరిచిపోయాం!" అని చెప్పారు ఇంగ్లీషులోనే

-"అబద్ధాలు... నోరిప్పితే అబద్ధాలు! చాక్లెట్లు, మొక్కజొన్న కండెలు, సమోసాలు, చెత్తా, చెదారం-యివీ వీళ్ల అసలు తిండి!" అని తెలుగులో గొణుక్కుంటూ-"తరువాతి పీరియడ్ దాకా క్లాసులోకి రానివ్వను!స్టాండ్ అవుట్ సైడ్, దట్సాల్!" అంది గట్టిగా.

"మా మీల్స్ క్యారియర్లు మిస్.." అంటూ, జాహ్నవికి సైగ చేస్తూ, అవి తీసుకుంటామని-ప్రాథేయపడ్డారు కుర్రవెధవలు! కడుపులో ఎలుకలు పరిగెడుతున్నాయన్నమాట... జాలివేసింది కపర్దినికి. కాని ఇప్పుడు వాళ్లు తింటున్నది సూపర్‌వైజర్ కంటపడితే- (ఆయన ఓ రిటైర్డ్ హెచ్.ఎమ్. గారు) కపర్దినికే అరగంట క్లాసు తీసుకుంటాడు.

ఐతే అతని జాడ లేదు. లోపల ఏసీ రూమ్‌లో కరస్పాండెంట్ జయవర్ధన్‌బాబు-యీ పెద్దాయనకే క్లాసు తీసుకుంటున్నాడల్లే వుంది: సో, లైన్ క్లియర్! అన్నమాట, అనుకుంటూ వాళ్లకి పర్మిషన్ ఇచ్చింది.

ఆ ఇద్దరు పిల్లలూ కడుపు నొప్పితో మెడికల్ షాపుకు పోలేదు. కడుపుబ్బరంతో-దగ్గరలో గల వీడియో గేమ్స్ షాపుకి పారిపోయారు. పవన్‌సాయికీ వీడియో గేమ్స్ బాగా అలవాటైనాయి. వసంత్‌కి వాడు గురువు.

"ఒక్క గేమ్ చూపెడతా! రారా! భలే వుంటుంది... ఇక్కడే! రా!-మన స్కూలు వెనకాలే కమాన్ మాన్!" అంటూ వాడు లాక్కుపోయాడు. అంతే, వీడి జేబులో వున్న పదిహేను రూపాయలూ ఖర్చు అయిపోయాయి. కాని వాడికి ఆ బాధే లేదు.

పిల్లల్ని వీడియో గేమ్స్ ఆకర్షించడంలో తప్పేముంది? పెద్దాళ్లే గంటల తరబడి ఆడుతూవుంటారు. ఈ వీడియో గేమ్స్, సినిమా హాలు కాంప్లెక్సుల్లా వుంటాయి. టెలిఫోన్ కేంద్రాలలో, కూల్ డ్రింకుల పార్లర్స్‌లో ఇవి, ఓ పక్క ఆకర్షణా, మరొక పక్క

ఆదాయం.

వీడియో గేమ్స్ స్కూలుకి పక్కనే వుంటే ఎంత అనర్థమో, సమోసాలు, కూల్ డ్రింక్స్, కేకులు, పిజ్జాలు, బడ్డీ షాపులూ కూడా అంతే అనర్థం. కానీ అవి యేవీ తప్పవు. ప్రభుత్వం అందర్నీ ప్రోత్సహించాలి కదా!

వసంత్, సాయిల కన్నా ముదురు కేసులున్నాయి. క్లాసులో పుస్తకాలు వదిలేసి పారిపోయే స్టేజి నుంచి కూడా, టెన్త్‌లో వున్న సుధీర్‌బాబు మిత్రబృందం బాగా ఎదిగిపోయారు. ప్రిన్సిపాల్ వో సారి వీళ్లను పిలిచి స్కూలు జరుగుతున్నప్పుడు 'ఒక వేలు', 'రెండు వేళ్లు' చూపెట్టి గోడ దూకి వెళితే, పర్మనెంట్‌గా టీసీ ఇచ్చి పంపించేస్తానని బెదిరించాడు. అది ఉత్తి ఉత్తి అరుపు అని అందరికీ తెలుసు.

సుధీర్ జేబులో ఎప్పుడూ నోట్లకట్టలుంటాయ్. వాడికి సినిమాల్లో కొన్ని సీనులు మరీ ఇష్టం. అమ్మాయిల గుంపుల మధ్య డాన్సులు చేస్తూ, పదిమంది రౌడీలను ఒంటరిగా చితక బాదే హీరోలంటే ఇష్టం. నిజంగానే ఆ హీరోలు అలా నిజ జీవితంలో వుంటారనీ, జేబులో డబ్బుంటే-ఎవరి చేతైనా ఏ పనైనా చేయించగలం అనీ నమ్మే అమాయకుడు, సుధీర్‌బాబు. అతని తండ్రి ఒక షేర్ బ్రోకర్. తల్లికి బిడ్డలంటే ప్రాణం. పాకెట్ మనీ యెంత కావాలంటే అంత ఇస్తుంది.

సుధీర్‌కి జ్వరం వచ్చేసింది ఆ దెబ్బలకి. అది తగ్గి వాడు స్కూలుకి వెళ్తున్నప్పుడు-బిడ్డ మీద మమకారం కొద్దీ, తల్లి వాడికి కొత్త అయిదు వందల నోటు ఒకటి ఇచ్చింది. అంతేనా- ఆటోలో స్కూలుకి దిగబెట్టింది. సాయంకాలం స్టడీ అవర్స్‌కి సెలవు పెట్టించి మరీ వెళ్లిపోయింది. "స్కూలు వదిలేకా తిన్నగా ఇంటికి రారా బాబూ! కోవా కజ్జికాయలిస్తాను" అని కూడా ఆశపెట్టింది.

సుధీర్‌కి వీడియో గేమ్స్ ఆడుతూ, సమోసాలు తినడం-"ఏ దిల్ మాంగే మోర్" అంటూ కూల్ డ్రింక్ తాగడం, ఒక బలహీనత అయిపోయింది.

"కుర్రాడు తెలివైనవాడే" అంటుంది ఇంగ్లీషు టీచర్. "ఓ సారి పాఠం సహం వాడి బుర్రకెక్కిపోతుంది. కాని, వీడియో గేమ్స్ సెంటర్స్ వాణ్ని రానూరానూ మరీ ఆకర్షిస్తున్నాయి. ఫ్రెండ్స్‌కి కూడా అలవాటు చేసేస్తున్నాడు" అని టీచర్‌లు బాధపడుతున్నారు.


సుధీర్ డాడీ నొకసారి పిలిపించి, ప్రిన్సిపాల్-"మీ అబ్బాయికి పైకం అందనివ్వకండి. వీడియో గేమ్స్, కూల్ డ్రింక్స్, వక్క పొడి-ఇవన్నీ ప్రస్తుతానికి వాడి వీక్నెస్‌లు. ఇవి క్రమేపీ గుట్కాలుగా, సిగరెట్లుగా మారేయో-మీరు కాదు కదా, మీ తల్లోని జేజమ్మ కూడా వాణ్ని కాపాడలేదు! మీ ఇష్టం"-అని హెచ్చరించాడు కూడా.

ఆ వెంటనే, సుధీర్ తండ్రి ఇంటికి ఆగ్రహంగా వెళ్లి,-ఆవేశం తట్టుకోలేక నడుంకున్న బెల్టు తీసి చితకబాదేడు. ఆనక తల గోడకేసి కొట్టుకుంటూ తనూ ఏడిచేడు.

సుధీర్‌కి జ్వరం వచ్చేసింది ఆ దెబ్బలకి. అది తగ్గి వాడు స్కూలుకి వెళ్తున్నప్పుడు-బిడ్డ మీద మమకారం కొద్దీ, తల్లి వాడికి కొత్త అయిదు వందల నోటు ఒకటి ఇచ్చింది. అంతేనా- ఆటోలో స్కూలుకి దిగబెట్టింది. సాయంకాలం స్టడీ అవర్స్‌కి సెలవు పెట్టించి మరీ వెళ్లిపోయింది. "స్కూలు వదిలేకా తిన్నగా ఇంటికి రారా బాబూ! కోవా కజ్జికాయలిస్తాను" అని కూడా ఆశపెట్టింది.

కానీ సుధీర్ రాత్రి పదిగంటలైనా ఇంటికి తిరిగి రాలేదు. వాడి పుస్తకాల బ్యాగ్‌ని కొంత మంది పిల్లలు స్టడీ అవర్స్ నుంచి తెచ్చి-తాము ఇళ్లకు పోతూ, దారిలో వాళ్ల ఇంట్లో ఇచ్చేసి పోయారు.

ఒక్కగా నొక్క బిడ్డ! ఏం అఘాయిత్యం చేసుకున్నాడోనని -ఫోన్ ఎత్తినది ఎత్తినట్లే పట్టుకొని, వాడి ఫ్రెండ్స్‌కీ, వాళ్ల మమ్మీలకూ, డాడీలకూ ఫోన్ చేస్తూనే వున్నారు, వాడి అమ్మా, నాన్నా.



ఒక ఫ్రెండ్ చెప్పాడు, తిరుపతికి వెళ్లిపోతాన న్నాడనీ-వాడి దగ్గర నోట్ల కట్టలు నాలుగున్నాయనీ-అక్కడ వీడియో గేమ్స్ పార్లర్ ఓపెన్ చేసి-వాళ్ల డాడీకీ 'పాఠం' చెప్తాన న్నాడుటవాడు.

తండ్రి నిలువునా నీరైపోయాడు!

టక్కున బీరువా తెరిచి చూశాడు. ఇనప్పెట్టి సొరుగు ఖాళీ! అందులో పెట్టిన అయిదువేల రూపాయలు మాయం... సినిమాల్లో చూపించి నట్లుగా-

"గో టు హెల్ డాడీ! టాటా! మమ్మీ!" అన్న పెద్దక్షరాలు రాసిన తెల్ల కాగితం ముక్క ఒకటి అందులోంచి వెక్కిరిస్తున్నట్లు కనబడ్డది. వాడికి అన్నింటి కన్నా వీడియో గేమ్స్ ప్రాణం అయిపోయాయి అన్నమాట!

అదృష్టవశాత్తూ ఈ కథ అంతా దుఃఖాంతం అవలేదు. నాలుగు రోజుల తర్వాత, తిరుపతి నుంచి, అక్కడి పోలీసులు వీళ్ల స్కూలుకి ఫోన్ చేశారు.

"మీ స్టూడెంట్ ఒకడు డబ్బు విచ్చలవిడిగా ఖర్చుపెడుతూ దొరికాడు. ఫలానా ఫలానా పేరు, గుర్తులు చెబుతున్నాడు. వెంటనే రాండి!" అంటూ తొందర పెట్టారు-

సుధీర్ మమ్మీ, డాడీ, వెంటనే తిరుమలా ఎక్స్‌ప్రెస్ ఎక్కేశారు. అట్లా సుధీర్‌బాబు తిరిగి స్కూలుకి రావటానికి పదిహేను రోజులు పట్టింది.

ఆ రోజు ఇంటర్‌వెల్‌లో పిల్లలంతా వాడి చుట్టూ మూగారు. వాడి సాహసగాథలు గుడ్లప్పగించి, చెవులు రిక్కించి విన్నారు. పాపం... పిల్లలకేం తెలుసు?

ఇదేదో ఘనకార్యం అనుకున్నారు వాళ్లు; కాని ఈ ప్రలోభాలకు లోనైన పిల్లలతో వారి తల్లిదండ్రులు-టీచర్స్ పడే బాధలు ఎలా వుంటాయో ఆ దేవుడికే తెలుసు!

ఏమైనా-

తమ పిల్లలు బాగుపడాలని...

అమ్మా, నాన్నా, గురువూ ఎంత ప్రయత్నించినా... ఈ సిన్మాలూ.. టీవీలూ... రాజకీయాలూ-మారనంత కాలం తల్లిదండ్రులకు ఈ బాధలు తప్పవు. "పిల్లలు పాడైపోడానికి కారణం మీరే!" అని ఒకర్నొకరు నిందించుకోవడం తప్ప... మరో దారి లేదు.

సుధీర్ బాబు మళ్లీ పారిపోవచ్చు. లేదా వాడిని చూసి ఇంకో బాబు పారిపోవచ్చు. ఆ పారిపోయినవాడు మళ్లీ దొరుకుతాడో, లేదో వాడికే తెలీదు... మనకెలా తెలుస్తుంది?